అర్హులందరికీ సంక్షేమ పథకాలు

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రేగొండ(కొత్తపల్లిగోరి): ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం రేగొండ, కొత్తపల్లిగోరి మండలాలలోని కనిపర్తి, నాగుర్లపల్లి, దామరంచపల్లి గ్రామాల్లో అభయహస్తం దరఖాస్తులను స్వీకరించారు. కనిపర్తి గ్రామంలోని సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మెరుగైనా పాలనే ధ్యేయంగా ప్రజాపాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకువస్తుందన్నారు. కనిపర్తి, నాగుర్లపల్లి గ్రామ ప్రజలకు బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శామ్యూల్, తహశీల్దార్లు సత్యనారాయణ స్వామి, రవికుమార్, ఎంపీడీఓ సురేందర్, ఎంపీపీ పున్నం లక్ష్మీ పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



కనిపర్తిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



కాటారం: దరఖాస్తు స్వీకరిస్తున్న అధికారులు

ముగిసిన దరఖాస్తుల స్వీకరణ

టేకుమట్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలను అర్హులకు అందాలనే లక్ష్యంతో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల శనివారం ముగిసింది. మండలంలో మొత్తం 9,200 దరఖాస్తులను స్వీకరించి, ఆన్‌లైన్ ప్రక్రియను ప్రారంభించినట్లు ఎంపీడీఓ అనిత తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ ప్రక్రియను మండల ప్రత్యేకాధికారి శైలజ పర్యవేక్షించారు. ఆమె వెంట ఎంపీఓ సురేష్ ఉన్నారు.

కాటారం: అభయాస్తం గ్యారంటీ స్కీంల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. మండలంలోని 24 గ్రామపంచాయతీల నుంచి 12,666 దరఖాస్తులు, ఇతర అంశాలపై వెయ్యి దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ శంకర్ నాయక్ తెలిపారు. ఈ దరఖాస్తులన్నింటిని ఆన్‌లైన్‌లో పొందుపరిచే ప్రక్రియ ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. చివరి రోజులో భాగంగా కాటారం రైతు వేదికలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభను తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ శంకర్‌నాయక్ పరిశీలించారు.

పక్కాగా వివరాలు నమోదు చేయాలి

ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో పక్కాగా నమోదు చేయాలని ఎంపీపీ పంతకాని సమ్మయ్య డాటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు. మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న దరఖాస్తుల డేటా ఎంట్రీ విధానాన్ని శనివారం ఎంపీపీ పరిశీలించారు. అర్జిదారులు దరఖాస్తులో నమోదు చేసిన ప్రతి అంశాన్ని ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని తెలిపారు. ఎంపీపీ వెంట మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, ఎంపీడీఓ శంకర్‌నాయక్, తహసీల్దార్ నాగరాజు, ఎంపీఓ ఉపేంద్రయ్య ఉన్నారు.

వివరాలు నమోదు చేయాలి

మహాముత్తారం: ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల్లో దరఖాస్తు దారుడు వ్రాసిన వివరాలను మాత్రమే డేటా ఎంట్రీలో నమోదు చేయాలని మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్ రావు అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. దరఖాస్తు దారుడు రాసిన ఆధార్, రేషన్, గ్యాస్ కనెక్షన్ నంబర్‌తోపాటు భూమివివరాలు, జాబ్‌కార్డు నంబర్ అన్ని సరిచూసుకున్న అనంతరం నమోదు చేసి ఒక్కసారి చెక్ చేసిన అనంతరం సబ్‌మిట్ చేయాలన్నారు. ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ.. డేటా ఎంట్రి చేసిన తరువాత యునిక్ ఐడీ నంబర్ వస్తుందని ఆ నంబర్‌ని దరఖాస్తు మీద రాయాలని సూచించారు. డాటా ఎంట్రిలో ఎలాంటి పొరపాట్లు జరిగిన సంబంధిత ఆపరేటర్లు, పంచాయితీ కార్యదర్శులే బాధ్యులని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్‌రావు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, డేటా ఎంట్రి ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్‌లో..

మహదేవపూర్: మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలన దరఖాస్తుల గడువు శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. మండలంలో మొత్తం 10,280 దరఖస్తులు వచ్చాయన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి డీఎల్‌పీఓ సుదీర్‌కుమార్ పరిశీలించి పలు సూచనాలు చేశారు.

మొగుళ్లపల్లిలో..

మొగుళ్లపల్లి: మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం శనివారంతో ముగిసిందని మండల ప్రత్యేక అధికారి సునీత తెలిపారు. మండల వ్యాప్తంగా 5 గ్యారంటి పథకాలకు 11952, ఇతర పథకాలకు సంబంధించి 2239 అప్లికేషన్లు వచ్చాయని తెలిపారు.



కాటారం: డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న ఎంపీపీ



మహాముత్తారం: మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు



మహదేవపూర్‌లో..



టేకుమట్లలో..

క్లుప్తంగా

దరఖాస్తుల గడువు పెంపు

కాటారం: గురుకుల పాఠశాలల్లో 2024–25 విద్యాసంవత్సరానికి సంబంధించి 5వ తరగతి ప్రవేశ పరీక్ష కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల గడువు ఈ నెల 20 వరకు పొడిగించినట్లు మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ అప్‌గ్రేడ్ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జెకె.బుచ్చయ్య, బాలికల కళాశాల ప్రిన్సిపాల్ శైలజారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023–24 విద్యాసంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న, ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో నేడు(ఆదివారం) ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని భూపాలపల్లి అసిస్టెంట్ ఇంజనీర్(ఏఈ) విశ్వాస్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 33 కేవీలైన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపిక



మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జీ సుధాకర్ రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైయ్యాడు. గంజాయి నిర్మూలన, నేర నియంత్రణలో విశిష్ట సేవలు అందించినందుకు అవార్డు దక్కిందని, గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ పతకాన్ని అందుకోనున్నట్లు ఆయన శనివారం తెలిపారు. అవార్డుతో బాధ్యత మరింత పెరిగిందన్నారు.

రేగొండ ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి బదిలీ



రేగొండ: రెండు సంవత్సరాలు రేగొండ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా శ్రీకాంత్‌రెడ్డి విధులు నిర్వర్తించి శనివారం బదిలీపై ములుగు జిల్లా తాడ్వాయికి వెళ్లారు. రేగొండలో 2021 డిసెంబర్‌లో బాధ్యతలు చేపట్టి రెండు పర్యాయాలు బుగులోని కోటంచ జాతర, 2023 అసెంబ్లీ ఎన్నికల విజయవంతానికి కృషి చేశారు.

బియ్యం అందజేత



టేకుమట్ల: మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన మచ్చ సరిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న తుల రమేష్ పరామర్శించి 25కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సేవ చేయడంలో తృప్తి ఉంటుందని తెలిపారు. భవిష్యత్‌లో నిరుపేదలకు తన వంతు సాయం అందిస్తానని అన్నారు. ఆయన వెంట వార్డు సభ్యులు మొగిళి, కొలుగూరి సదానందం ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

వెంకటాపురం(కె): ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను రాష్ట్ర పంచాయతీ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు ఏజెన్సీలోని విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆమె సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కుర్సం అంజయ్య, రాష్ట్ర కార్యదర్శులు కుంజాకృష్ణ, ఉండం నాగేందర్ రావు, రామచంద్రు, కోరం సంతోష్, వాసం నాగేశ్వరావు, బొగ్గుల లక్ష్మయ్య, చాపల రమేష్ బాబుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

ఏటూరునాగారం: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని 3వ వార్డు నుంచి జీసీసీ సేల్స్ డిపో వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రూ.50లక్షలతో రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క సహకారంతో ఈ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ సీసీ రోడ్డు నిర్మాణం కోసం జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈసం రామ్మూర్తి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, లాలయ్య ఉన్నారు.

కల్వర్టు నిర్మాణానికి నిధుల మంజూరు



మాట్లాడుతున్న ఎంపీపీ మల్హల్‌రావు

మల్హర్: మండలంలోని తాడిచర్ల మోటు ఒర్రె మీదుగా కల్వర్టు నిర్మాణానికి రూ.40లక్షల నిధులు మంజూరైనట్లు ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు తెలిపారు. మండలంలోని తాడిచర్లలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. మండలంలోని తాడిచర్ల నుంచి పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఓదెల వరకు వెళ్లే రోడ్డులోని మోటు ఒర్రె మీదుగా కల్వర్టు నిర్మాణానికి డీఎంఎఫ్‌టీ ద్వారా రూ.40లక్షలు నిధులు విడుదలైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కల్వర్టు నిర్మాణంతో వ్యవసాయ రైతులకు ప్రయాణ కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు. నిధుల మంజూరుకు సహకరించి ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు తాడిచర్ల రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. తాడిచర్ల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య, వార్డు సభ్యులు బండి స్వామి, కుంట సది, నాయకులు బబ్బిలి రాజు, రాజసమ్మయ్య, రాజు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

గోవిందరావుపేట: ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు, ఎంపీపీ సూడి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం సజావుగా సాగింది. సమావేశంలో ముందుగా ఎంపీపీ మాట్లాడుతూ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పదవి కాలంలో సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు అధికారులు ప్రభుత్వం ద్వారా వస్తున్న పథకాలను ప్రజలకు పూర్తి స్థాయిలో లబ్ధి చేకూర్చాలని అన్నారు. మండల వ్యవసాయ అధికారి కె జితేందర్ రెడ్డి, ఎంఈఓ దివాకర్, డిప్యూటీ తహసీల్దార్, సీడీపీఓ మల్లేశ్వరి ఇతర శాఖల అధికారులు, ఎంపీటీసీ నాగలక్ష్మి, చాపల ఉమాదేవి, గోపిదాసు ఏడుకొండలు, లావుడ్య రాంచందర్, మచ్చాపూర్ సర్పంచ్ రేగూరి రవీందర్ రెడ్డి, కో–ఆపరెటడ్ మెంబర్ మహ్మద్ బాబర్, అధికారులు హాజరయ్యారు.

ముగిసిన జిల్లాస్థాయి క్రీడలు



మొదటిస్థానంలో నిలిచిన చిట్యాల గురుకుల పాఠశాల విద్యార్థినులు



బాలుర విభాగంలో మొదటి స్థానంలో ఎంజేపీ మొగుళ్లపల్లి విద్యార్థులు

చిట్యాల: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడలు శనివారం ముగిశాయి. క్రీడలకు జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి 600మంది విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్‌లో చిట్యాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు మొదటి స్థానంలో నిలిచారు. బాలురలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్‌లో మహాత్మాజ్యోతి రావు పూలే మొగుళ్లపల్లి మొదటి స్థానంలో నిలిచింది. కళాశాల స్థాయిలో బాలురలో కబడ్డీలో గాంధీ కళాశాల భూపాలపల్లి, బాలికలలో కేజీబీవీ కొర్కిశాల, ఖోఖోలో బాలురలో మహాత్మా జ్యోతిరావు పూలే మొగుళ్లపల్లి, బాలికలలో మోడల్ స్కూల్ చిట్యాల, వాలీబాల్‌లో బాలురలో మహాత్మాజ్యోతిరావు పూలే మొగుళ్లపల్లి, బాలికలలో చిట్యాల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులు గెలుపొందారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పాల్గొననున్నారు. ముగింపు కార్యక్రమానికి ఏబీవీపీ రాష్ట్ర సమితి సభ్యుడు వేల్పుల రాజ్‌కుమార్ హాజరై మాట్లాడారు. జాతీయ సమైఖ్యతను పెంపొందించే విధంగా క్రీడలు నిర్వహించినట్లు తెలిపారు. గెలుపొందిన వారికి ఈ నెలలో నేతాజీ జయంతి సందర్భంగా బహుమతులు అందజేయనట్లు పేర్కొన్నారు.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

మల్హర్: చెడు వ్యవసానాలు, మత్తు పదార్థాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన, మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలపై పోలీసులు శనివారం మండలంలోని కొయ్యూరు సెంటర్‌లో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత చెడుమార్గాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ బారిన పడి ఎంతో మంది జీవితాలు నాశనమయ్యాయని వివరించారు. వ్యసనాలకు బానిసలు కావద్దన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ వినియోగం, విక్రయాలపై తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. కాటారం సీఐ రంజిత్‌రావు, కొయ్యూరు ఎస్సై నరేష్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి

ఇంటింటికీ అయోధ్య రాముడి అక్షింతలు



ఏటూరునాగారం: రామన్నగూడెంలో అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు



మహదేవపూర్‌లో..

ములుగు/ములుగు రూరల్: అయోధ్య నుంచి వచ్చిన రాముడి అక్షింతలను శ్రీ సీతరామాంజనేయ స్వామి దేవస్థానం (శ్రీ క్షేత్రం) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మహమ్మద్ గౌస్ పల్లిలో ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు పోడిచేటి శేషాచార్యులు పూజా కార్యకరమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గంద్రకోట కుమార్, సుతారి సతీస్, కొత్తపల్లి బాబురావు, తోట తిరుపతి, సిరికొండ బలరాం, తోట శ్రావణ్, గొర్రె అంకుష్, గాదం కుమార్‌రామస్వామి, నైస్ రాజు, మాధవి తదితరులు ఉన్నారు.

ఏటూరునాగారం: అయోధ్య రాముడి అక్షింతలను రామన్నగూడెం గ్రామానికి తీసుకువచ్చినట్లు సర్పంచ్ దొడ్డ కృష్ణ, అర్చకుడు సాయి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయం నుంచి ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధులు ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ మోడెం రమేష్, అర్చకులు నాగేశ్వర్‌రావుశర్మ అందజేశారు. ఏటూరునాగారం నుంచి రామన్నగూడెం వరకు జై శ్రీరాం అంటూ ఊరేగింపుగా తీసుకెళ్లారు. అక్షింతలను ప్రతి ఇంటికి చేర్చేలా చర్యలు చేపడుతున్నట్లు దొడ్డ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ్ వైకుంఠం, తదితరులు పాల్గొన్నారు.



మహాముత్తారం: రాముడి అక్షింతలతో భక్తులు

మహదేవపూర్: మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు దేవరావు ఆధ్వర్యంలో శనివారం రాముడి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామభక్తులు పెండ్యాల నరసింహస్వామి, చీర్లవంచ రమేష్, కృష్ణమూర్తి, మురలి తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం: శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు నుంచి వచ్చిన అక్షింతలను శనివారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో భక్తులు ఊరేగింపుగా తీసుకు వెళ్లి ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హన్‌మాన్ దేవాలయ కమిటీ చైర్మన్ ఓల్లాల రమేష్, గ్రామస్తులు గంట కేశవరెడ్డి, హన్‌మాన్ భక్తులు పాల్గొన్నారు.



ములుగులో..

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

కాటారం: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఎస్సై అభినవ్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శనివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై అభినవ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది స్టేషన్ ఆవరణను శుభ్రం చేశారు. పరిసరాల్లోని పిచ్చి మొక్కలు, చెత్తను తొలిగించి పరిశుభ్రంగా మార్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.



పరిసరాలను శుభ్రం చేస్తున్న ఎస్సై, సిబ్బంది

రెవెన్యూ సిబ్బంది సంబురాలు

కాటారం: రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌లుగా పని చేస్తున్న వీఆర్‌ఏలకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఐడీ కేటాయించడాన్ని హర్షిస్తూ శనివారం మండల వీఆర్‌ఏలు సంబురాలు నిర్వహించుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు, నయాబ్ తహసీల్దార్ రామ్మోహన్‌కు, కార్యాలయ సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. గత కొన్ని రోజులుగా తమ ఐడీలు పెండింగ్‌లో ఉండటంతో జీతాలు రాలేదని ప్రస్తుత ప్రభుత్వం ఐడీలు కేటాయించడంతో తమకు ఉద్యోగ భద్రత రావడంతో పాటు పే స్కేలు అమలవుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, జూనియర్ అసిస్టెంట్, వీఆర్‌ఏలు సతీశ్, రాజశేఖర్, శ్రీనివాస్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు స్వీటు అందజేస్తున్న సిబ్బంది

కేజీబీవీకి స్థలం కేటాయింపు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ విద్యాలయానికి 210 సర్వే నంబర్లలో గల 18 గుంటల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించినట్లు తహసీల్దార్ సృజన్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలను తహసీల్దార్ సృజన్, సిబ్బంది వెళ్లి పరిశీలించారు. కాగా, కస్తూరిబా గాంధీ పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ రెండు రోజుల క్రితం పాఠశాలను సందర్శించారు. ఈ క్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిని అరుణ విద్యార్థులు ఆడుకోవడానికి క్రీడా మైదానం లేదని ఆమెకు తెలిపారు. పాఠశాల ముందు 18 గుంటల స్థలం గతంలో పాఠశాలకు కేటాయించినప్పటికీ స్థలాన్ని ఇంకా పాఠశాలకు గతంలో ఉన్న తహసీల్దార్ అప్పగించలేదన్నారు. దాంతో అదనపు కలెక్టర్ వెంటనే స్థలాన్ని పాఠశాలకు కేటాయించాలని ప్రస్తుత తహసీల్దార్ తెలిపారు. ఈ మేరకు స్థలాన్ని పాఠశాలకు కేటాయిస్తున్నట్లు ఉత్తర్వులను పాఠశాల ఎస్‌ఓకు అందజేశారు. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ శ్రీనివాస్, టీచర్లు, లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

వెంకటాపురం(కె): మండల పరిధిలోని టేకుల బోరు గ్రామంలో శనివారం గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుడు లాలయ్య చేతుల మీదుగా వృద్ధులకు, దివ్యాంగులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాల ప్రసాద్, పున్నం ఆంజనేయులు, ముర్రం రాజేష్, డొగ్గుల గోపి, కుర్సం దులయ్య, పాపరావు తదితరులు ఉన్నారు.



దుప్పట్లు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు